అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
గురువారం 13, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :31 | పేజీలు :05



5 లో

# జగదీష్‌రెడ్డిపై వేటు

సెషన్ అయిపోయేంత వరకూ నో ఎంట్రీ..

ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

# నిఘా నీడలో హోలీ..



- రేపు పోలీసుల ముమ్మ ర పెట్రోలింగ్
- మద్యం సేవించి వాహనాలు నడపొద్దు..
- బైకులు, కార్లల్లో గుంపులుగా తిరిగితే చర్యలు
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

5 లో



## ప్రేమించి పెళ్లి..

# సుపారీ ఇచ్చి హత్య

- సంచలనం సృష్టిస్తున్న వరుస ఘటనలు
- ఇటీవలే వరంగల్‌లో యువ వైద్యుడి హత్య
- ప్రియుడితో కలిసి దారుణానికి ఒడిగట్టిన ఇల్లాలు
- తాజాగా నర్సంపేటలో వెలుగులోకి మరో ఘటన
- బ్యాంక్ ఉద్యోగి మర్డర్‌కు భార్య స్కెచ్
- సుపారీ గ్యాంగ్‌తో రూ. 10 లక్షల డీల్ !
- ప్లాన్ ఫెయిల్.. పోలీసుల అదుపులో నిందితులు ?

2 లో


## పచ్చని కాపురాల్లో వివాహేతర సంబంధాల చిచ్చు

పచ్చని కాపురాల్లో వివాహేతర సంబంధాలు చిచ్చుపెడుతున్నాయి. అమాయక భర్తల ప్రాణాలు బలి గొంటున్నాయి. కుటుంబాల్లో చీకటి నింపుతున్నాయి. ప్రియుడి మోజులో పడి సుపారీ ఇచ్చి భర్తలను హత్య చేస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వివాహేతర బంధాలకు అడ్డు వస్తున్నారని స్కెచ్ వేసి మరి కిరాతకంగా హత్య చేయించేందుకు తెగ బడుతున్నారు కొందరు భార్యలు. దాంపత్య జీవితం అర్థమే మారుస్తూ... కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారు. ఇందులో ప్రేమ వివాహాలు సైతం అతీతం కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇటీవల ఉమ్మడి జిల్లాలో చోటు చేసుకుంటున్న ఉదంతాలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. గత నెలలో వరంగల్‌లో యువ వైద్యుడిని ప్రియుడితో కలిసి భార్య కిరాతకంగా హత్య చేయించిన ఘటన మరవక ముందే తాజాగా.. కట్టుకున్న భర్తను కడ తీర్చేందుకు ఓ భార్య వేసిన స్కెచ్ ఫెయిల్ అయిన ఘటన నర్సంపేట నియోజకవర్గంలో సంచలనం సృష్టించింది. బ్యాంక్ ఉద్యోగి హత్యకు అతడి భార్య ఏకంగా రూ. 10 లక్షలు సుపారీ అందజేసినట్లు ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది.

-అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి



# లోకల్ నాన్ లోకల్ స్యాండ్ వార్..!



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో కొనసాగుతున్న ఇసుక క్వారీల్లో లోకల్,నాన్ లోకల్ ఓనర్ల మధ్య వార్ నడుస్తుంది. ఒక వర్గం, మరో వర్గం మధ్యలో పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనేల వైరం నడుస్తోంది. ఒకరిపై ఒకరు ఆధిపత్యం చెలాయించుకునేలా వ్యవహరిస్తున్న తీరు ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్నది. - అక్షరదర్బార్, కాటారం

- ఇసుక లారీ ఓనర్ల మధ్య తలెత్తిన వివాదం
- పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా సాగుతున్న వైరం
- ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటున్న తీరు
- లోకల్ వారికి వెసులుబాటు కల్పించాలని ఓ వర్గం వేడుకోలు
- అందరికీ సమానమే అంటున్న మరో వర్గం
- అధికారులు తీసుకునే చర్యలపై నెలకొన్న ఆసక్తి

06



# టైరు పగిలి కారు బోల్తా..

- ఇద్దరు వృద్ధులు మృతి
- ముగ్గురికి గాయాలు
- ఖానాపురం మండలంలో ఘటన
- దశదిన కర్మకు హాజరై తిరిగి వస్తుండగా ప్రమాదం
- మృతుల స్వస్థలం ఖిలావరంగల్

05



# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

05

- అధికారికంగా ఈసీ ప్రకటన
- ధ్రువీకరణ పత్రాలు అందజేత

# కంగ్రాట్స్ శివ..



- మహబూబాబాద్ టౌన్ ఎస్సైకి ఎస్పీ అభినందనలు
- గ్రూప్–2లో 25వ ర్యాంక్ సాధించడంపై హర్షం

03



## శ్రీ వేద స్కూల్లో హోలీ సంబరాలు..

అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలం పెద్ద కోడపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో గురువారం ముందస్తుగా హోలీ సంబరాలు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు జాజిరి ఆటలు ఆడి హోలీ సంబరాల్లో రంగురంగుల కలర్లు చల్లుకొని నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సం స్కృతి సాంప్రదాయాల గురించి వివరించినట్లు తెలిపా రు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ.

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా పరకాల ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అశోక్ మాట్లాడుతూ కవితక్క ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ ఉన్నతమైన పదవులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, బిఆర్ఎస్వి మండల ప్రెసిడెంట్ గొట్టే అజయ్, మహమ్మద్ పాషా, హాస్పిటల్ ఆర్ఎంఓ బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

### మహదేవపూర్ లో..

అక్షర దర్బార్,కాటారం : మహదేవపూర్ మండల కేంద్రంలో భారత్ జాగృతి అధ్యక్షులు,నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాగృతి జిల్లా బాధ్యులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాజీద్ అలీ, ముఫాసిర్, రెవెల్లి రాజశేఖర్, ఢీకొండ మల్లేష్,తుంగల రమేష్, జుబేర్ ఖాన్, ముఫాకర్, అబీబ్, జాహేద్ తదితరులు పాల్గొన్నారు.



# రేపటి నుండి కోటంచ జాతర

- వైభవంగా జరగనున్న వేడుకలు
- ప్రత్యేక ఆకర్షణగా ప్రభ బండ్లు
- ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం
- ఈనెల 9 న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు
- వేలాదిగా తరలిరానున్న భక్తజనం

అక్షర దర్బార్ ,రేగొండ: మండలంలోని కొడవటంచ గ్రామంలో కొలువైన సుప్రసిద్ధ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జాతర రేపటి నుండి ప్రారంభం కానున్నది. ఈ నెల 9 న ప్రారంభమైన స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కోటి వరాల కొడవటంచ లక్ష్మీ నారసింహునిగా స్వామివారు ప్రసిద్ధి చెందారు. ఈ జాతర బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు గురువారం స్వామివారికి నిత్య విధి, హోమము, బలిహారణములు, హనుమంత వాహన సేవ, దోపోత్సవము వైభవోపేతంగా నిర్వహించారు.

### జాతర వివరాలు.

14వ తేదీన హోమం, బలిహారణం, మహా పూర్ణాహుతి, యానోత్సవం, జాతర ప్రారంభం, పెద్ద రథోత్సవం, ఎడ్ల బండ్లు, ప్రభ బండ్లు తిరుగుట. 15న స్వామివారి, అమ్మవార్ల గజవాహనముల ఊరేగింపు, 16న చక్రస్నానం, అభిషేకం, స్వామి వారి నిజరూప దర్శనం, హంస వాహన సేవ, శ్రీ పుష్పయాగం (నాకబలి).



### జాతరకు పటిష్ఠ బందోబస్తు : ఎస్సై సందీప్ కుమార్

జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. జాతరలో నలుగురు సీఐలు, 10మంది ఎస్సైలు, 180మంది పోలీసు సిబ్బంది పని చేయనున్నారు. ఆలయ పరిసరాలు, జంక్షన్లు, గ్రామ పరిధిలో మొత్తం 18సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మానిటరింగ్ చేయనున్నామని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండడానికి ఐదు ప్రాంతాలలో పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. గూడెపల్లి వెళ్ళే దారిలో ఆలయ భూమి నాలుగు ఎకరాలు, మడతపల్లి వెళ్ళే దారిలో మామిడి తోటలో, లింగాల దారిలో ఒక చోట, కోటంచ ప్రధాన ద్వారం పక్కన మామిడి తోట, కోటంచ బై పాస్ రోడ్డు పక్కన ఒక చోట భక్తులు పార్కింగ్, విడిది ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

### జాతరకి ప్రత్యేక బస్సులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రేగొండ మండలం కొడవటంచలో ఈనెల 14, 15 తేదీల్లో కొడవటంచ దేవస్థానంలో జరిగే శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతరకి పరకాల, భూపాలపల్లి నుంచి ప్రత్యేకంగా బస్సులు నడిపిస్తున్నట్లు భూపాలపల్లి డిపో మేనేజర్ ఏ .ఇందు తెలిపారు. కొడవటంచ ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని బట్టి బస్సులు నడిపిస్తామని అన్నారు. భూపాలపల్లి బస్ స్టేషన్ ఎంక్వయిరీ నెంబర్ 7382854256 ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ కోరారు.

—భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందు

### పారిశుద్ధ్య పనుల పరిశీలన

జాతరలో భక్తులకు ఆటంకం కలగకుండా పరిశుభ్రత పాటించేలా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు అన్నారు. ఈరోజు జాతరను పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. గ్రామ పంచాయతీలో ఉన్న కిరాణ షాపులు, హోటల్స్, చికెన్ షాప్ ల వారికి ప్లాస్టిక్ కవర్ ల వాడకం చేయరాదని షాపు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఉల్లంఘించిన ఆరుగురు షాపు యజమానులకు రూ.2000 చొప్పున జరిమానా విధించి మొదటి హెచ్చరిక గా భావించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మైథిలి, మండల పంచాయతీ అధికారి రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అమూల్య, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాల పనుల్లో వేగం పెంచండి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సరస్వతి పుష్కరాల పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పుష్కరాలు సందర్భంగా చేపడుతున్న పనులపై పంచాయతి రాజ్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, వైద్య, దేవస్థానం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 25 వరకు పుష్కరాల అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల్లో జాప్యం తగదని, వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఘాట్లు, రోడ్లు, శానిటేషన్, తాగునీటి సదుపాయాల పనులను గడువులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణరావు, విద్యుత్ శాఖ డీఈ రామిరెడ్డి, దేవస్థానం ఈవో మహేష్, ఆర్కి టెక్చర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నుంచి అడవులను రక్షించాలి

### కొయ్యూర్ రేంజర్ రాజేశ్వర్ రావు



అక్షర దర్బార్ మల్హర్ : అగ్ని ప్రమాదాల నుంచి అడవులను రక్షించాలని కొయ్యూర్ రేంజర్ రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ఎంపిడిఓ శ్యాం సుందర్ అధ్యక్షతన ఫారెస్ట్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అడవుల రక్షణపై అవగాహన కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ.. అడవిలో అగ్ని ప్రమాదం పర్యావరణానికి పెను ప్రమాదమని తెలిపారు. ప్రమాదవశాత్తు అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరిగితే రక్షణ చర్యలు చేపట్టే విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిఓ విక్రమ్ కుమార్,సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మన్, బీట్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ
- దుగ్గొండి మండలంలోని పలు గ్రామాల్లో పంటల క్షేత్ర ప్రదర్శన

అక్షర దర్బార్, దుగ్గొండి : పంటల అధిక దిగుబడిని సాధించాలంటే అన్నదాతలు వ్యవసాయ అధికారులు సూచనలు పాటిస్తూ సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా వ్యవసాయధికారి కే. అనురాధ రైతులకు సూచించారు. గురువారం దుగ్గొండి మండలం లక్ష్మీపురం, దుగ్గొండి, తొగర్రాయి, గిర్నిబావి గ్రామాలలో రైతుల సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న పంట క్షేత్రాలను కె. అనురాద, జాతీయ ఆహార భద్రత మిషన్ ఉమ్మడి వరంగల్ పి. సారంగంతో కలిసి సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్న వరి, మక్కజొన్న పంటలలో ప్రస్తుతం కొన్ని రకాల చీడపీడలు ఆశించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు హనుమంతు నాయక్, రాజేష్ రైతులు రైతులు తదితరులు పాల్గొన్నారు

గురువారం
13.03.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక




- పచ్చని కాపురాల్లో వివాహేతర సంబంధాల చిచ్చు
- సంచలనం సృష్టిస్తున్న వరుస ఘటనలు
- ఇటీవలే వరంగల్‌లో యువ వైద్యుడి హత్య
- ప్రియుడితో కలిసి దారుణానికి ఒడిగట్టిన ఇల్లాలు
- తాజాగా నర్సంపేటలో వెలుగులోకి మరో ఘటన
- బ్యాంక్ ఉద్యోగి మర్డర్‌కు భార్య స్కెచ్
- సుపారీ గ్యాంగ్‌తో రూ. 10 లక్షల డీల్ !
- ప్లాన్ ఫెయిల్.. పోలీసుల అదుపులో నిందితులు ?

# సుపారీ ఇచ్చి హత్య

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: పచ్చని కాపురాల్లో వివాహేతర సంబంధాలు చిచ్చుపెడుతున్నాయి. అమాయక భర్తల ప్రాణాలు బలిగొంటున్నాయి. కుటుంబాల్లో చీకటి నింపుతున్నాయి. ప్రియుడి మోజులో పడి సుపారీ ఇచ్చి భర్తలను హత్య చేస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వివాహేతర బంధాలకు అడ్డు వస్తున్నారని స్కెచ్ వేసి మరి కిరాతకంగా హత్య చేయించేందుకు తెగబడుతున్నారు కొందరు భార్యలు. దాంపత్య జీవితం అర్థమే మారుస్తూ--- కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారు. ఇందులో ప్రేమ వివాహాలు సైతం అతీతం కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇటీవల ఉమ్మడి జిల్లాలో చోటు చేసుకుంటున్న ఉదంతాలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. గత నెలలో వరంగల్‌లో యువ వైద్యుడిని ప్రియుడితో కలిసి భార్య కిరాతకంగా హత్య చేయించిన ఘటన మరవక ముందే తాజాగా.. కట్టుకున్న భర్తను కడ తీర్చేందుకు ఓ భార్య వేసిన స్కెచ్ ఫెయిల్ అయిన ఘటన నర్సంపేట నియోజకవర్గంలో సంచలనం సృష్టించింది. బ్యాంక్ ఉద్యోగి హత్యకు అతడి భార్య ఏకంగా రూ. 10 లక్షలు సుపారీ అందజేసినట్లు ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది.

### ఒక్కొక్కరికి రూ.20 వేలు ..

సదరు మహిళ తన భర్త హత్య కోసం రూ.10 లక్షల డీల్ కుదుర్చుకున్నట్లు బయటపడింది. ఇందులో ఒక్కొక్కరికి రూ.20 వేలు మొదటి దఫాగా చెల్లించినట్లు సైతం ఒప్పుకున్నట్లు సమాచారం. దీంట్లో ఆకుల తండాకు చెందిన ఓ యువకుడు ప్రధాన భూమిక పోషించినట్లు విచారణలో తేలింది. సదరు యువకుడు ఇచ్చిన సమాచారంతో తొర్రూరుకి చెందిన ఒకరిని, రాయపర్తికి చెందిన ఒకరిని, మహేశ్వరం గ్రామానికి చెందిన మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇందులో అతడి భార్యతో సహా నలుగురు యువకులు పథకం పన్నినట్లు గుర్తించారు. హోలీ పండగలోగా బ్యాంకు ఉద్యోగిని హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి బాధితులు నర్సంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశా రు. అయితే పోలీసులను సంప్రదించగా ఈ ఘటనకు సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడించలేదు.

### రూ. 10 లక్షలిస్తా.. నా భర్తను చంపేయండి

బ్యాంక్ ఉద్యోగి హత్యకు అత డి భార్య పెద్దమొత్తంలో సుపారీ అందజేయడం కలకలం రేపుతోంది. విశ్వసనీయ సమాచారం మేరకు.. నర్సంపేట మండలం ఆకులతండా గ్రామానికి చెందిన యువకుడు హైదరాబాద్ లోని ఓ ప్రభుత్వ రంగ బ్యాంకులో పీవోగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఏడేళ్ల కిందట నర్సంపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతితో వివాహం జరగగా, వీరికి ఓ పాప ఉన్నట్లు సమాచారం. కొన్ని రోజుల కిందట సదరు బ్యాంక్ ఉద్యోగికి ఓ ఆగంతకుడు కాల్ చేసి రూ.3 లక్షలు ఇస్తే నీకు విలువైన సమాచారం ఇస్తానని ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మొదట పట్టించుకోకున్నా తర్వాత అతను చెప్పిన విషయాలు విని కంగారుపడ్డాడు. విషయం కుటుంబ సభ్యులకు చెప్పడంతో భయపడి పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. అనంతరం కాల్ చేసిన యువకుడిని ట్రాప్ చేసి విచారణ చేపట్టడంతో అసలు విషయం బయటకు వచ్చింది.

### భార్య వివాహేతర సంబంధానికి భర్త బలి..

భార్య వివాహేతర సంబంధానికి భర్త బలైపోయాడు. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని సుపారీ ఇచ్చి మరీ భర్తపై ఎటాక్ చేయించింది భార్య. వరంగల్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన గతనెల 20న చోటుచేసుకోగా.. చికిత్స పొందుతూ డాక్టర్ సుమంత్ రెడ్డి ఈనెల 1న మరణించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సుమంత్‌రెడ్డి భార్య ఫ్లోరా మరియాతోపాటు ఆమె ప్రియుడు శామ్యూల్.. సహకరించిన ఏఆర్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. దాడి జరిగిన ఐదు రోజుల్లోనే నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కి తరలించారు. అయితే, భార్యే.. భర్తను దారుణంగా చంపించడం వరంగల్‌లో సంచలనంగా మారింది. సుమంత్‌రెడ్డి – ఫ్లోరా మరియాకు 2016లో పెళ్లయింది. సంగారెడ్డిలో ఉన్నప్పుడు జిమ్ ట్రైనర్ శామ్యూల్‌తో ఫ్లోరా మరియాకి ఏర్పడిన పరిచయం.. వివాహేతర సంబంధానికి దారి తీసింది. దాంతో, భర్తను అడ్డుతొలగించుకుంటే.. ప్రియుడితో కలిసి ఉండొచ్చని.. సుమంత్‌రెడ్డి మర్డర్‌కి ప్లాన్ చేసింది మరియా. చివరికి, ఫ్లోరా మరియా పాపం పండి ఇప్పుడు జైలు ఊచలు లెక్కబెడుతోంది. మరియాతోపాటు ఆమె ప్రియుడు శామ్యూల్, వాళ్లకు సహకరించిన హెడ్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌ను కటకటాల వెనక్కినెట్టారు పోలీసులు.. కాగా.. ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది.

### హత్య చేసి.. మృతదేహాన్ని కాల్చి..

హైదరాబాద్ నగరానికి చెందిన ఓ వ్యాపారి ఆస్తిపై కన్నేసిన భార్య ప్రియుడితో కలిసి దారుణంగా చంపేసిన ఘటన గత అక్టోబర్ లో జరిగింది. హైదరాబాద్ నగరానికి చెందిన రమేష్, నిహారిక దంపతులు. భార్య నిహారికకు మరో యువకుడితో ఏర్ప డిన పరిచయం వివాహేతర బంధానికి దారి తీసింది. వారిద్దరూ కలిసి జీవిద్దామని నిర్ణయం తీసుకున్నారు. రమేష్ ను చంపేసి అతడికి ఉన్న రూ.8 కోట్ల విలువైన ఆస్తిని కాజేస్తే సుఖంగా ఉండొచ్చునని స్కెచ్ వేశారు. ఆస్తిని ఎలాగైనా కాజేయాలని భార్య నిహారిక ప్రియుడితో కలిసి భర్త హత్యకు ప్రణాళిక రూపొందించింది. భర్తకు మాయమాటలకు చెప్పి భువనగిరి ప్రాంతానికి తీసుకె ప్రియుడితో రమేష్ ను హత్య చేశారు. కారులోనే ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. అనంతరం కారులో మృతదేహాన్ని కర్ణాటకకు తరలించి రమేష్ మృతదేహాన్ని పెట్రోల్ పోసి నిప్పంటించి పరారయ్యారు. ఆ మరుసటి రోజు కాఫీ తోటలో పనికి వచ్చిన కూలీలు సగం కాలిన మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు మృతదేహంపై ఉన్న ఆనవాళ్లు, సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టి నిహారిక, ఆమె ప్రియుడు, హత్యకు సహకరించిన వ్యక్తిని అరెస్ట్ చేశారు.




## క్యాస్పియన్ సీడ్స్ తో రైతుల ఇంట సిరుల పంట

### -కంకిలో 20 - 22 అడ్డు వరసలు.42 నిలువు గింజలు.

### -అధిక దిగుబడి క్యాస్పియన్ సీడ్స్ తో సాధ్యం.

అక్షర దర్బార్ సంగెం : మార్కెటింగ్ హెడ్ కొండేటి తిరుపతిరెడ్డి (కె టి ఆర్) ఆదేశానుసారంగా మండలంలోని గడ్డపార తండా గ్రామానికి చెందిన మా లోతు ఈర్య రైతు చేనులో కాస్పియన్ సీడ్స్ వారి 7272 అనే మొక్కజొన్న రకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు నలుమూల గ్రామాల నుండి 75 మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సేల్స్ మేనేజర్ అదరసాని రాజేశ్వరరావు పాల్గొని రైతులు నాణ్యమైన విత్తనాలు వాడి అధిక దిగు దిగుబడులు పొందాలని సూచించారు.

## వెంకటనారాయణ సేవలు చిరస్మరణీయం

### మండల ప్రత్యేక అధికారికి ఘనంగా వీడ్కోలు

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె వెంకటనారాయణ సేవలు చిరస్మర నియమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె వెంకటనారాయణ హనుమకొండ ఉప సంచాలకులు సంయుక్త సంచాలకులుగా పదోన్నతిపై ఖమ్మం జిల్లాకు వెళ్ళిన సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆంజనేయులు అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఆయనకు యంపిడీఓ, కార్యాలయ ఈజియస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శాలువా మెమెంటో గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర , హాస్టల్ వార్డెన్ లు అమృతరావ్ ,అందె రవి, పంచాయతీ కార్యదర్శులు వెంకట లక్ష్మణ్, సుమలత రిజ్వానా, ఫీల్డ్ అసిస్టెంట్లు కోమల తదితరులు పాల్గొన్నారు.





## 24 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టివేత

అక్షర దర్బార్, చెన్నారావుపేట : అక్రమంగా నిలువచేసిన 24 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గురువారం టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చెన్నారావు పేట మండలం ముగ్దుంపురం గ్రామానికి చెందిన కొమ్మ శివ, నర్సంపేట పట్టణానికి చెందిన ఎకటి కిరణ్ ఇంట్లో అక్రమంగా కొనుగోలు చేసి నిలువ చేసిన 24 క్వింటాళ్ల సుమారు 60 వేల విలువచేసే రేషన్ బియ్యాన్ని పట్టుకొని, రెండు వాహనాలను సీజ్ చేసి చెన్నారావుపేట పోలీసులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# జోరుగా ఇసుక దందా..

- కానరాని అధికారుల నిఘా
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్
- కేసముద్రంలో యథేచ్ఛగా ఇసుక రవాణా

అక్షర దర్బార్, కేసముద్రం : ఇసుక అక్రమ దందాకు అధికారులు అండగా నిలుస్తున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడి అక్రమార్కులతో అంటకాగుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా కేసముద్రం మండలంలోని వట్టివాగు నుంచి తోడుతున్న ఇసుకను తరలించేందుకు సహకరిస్తున్నారు. ఇందుకోసం ప్రొక్లైన్,ట్రాక్టర్ యజమానుల నుంచి మామూళ్లు దండుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్కో వాహనానికి పక్కాగా రేటు ఫిక్స్ చేసి నెలవారీగా వసూలు చేస్తున్నారని తెలుస్తుంది. అమ్యామ్యాలు సమర్పించుకున్న వాహనాలు ఎలాంటి అడ్డంకులు లేకుండా గమ్యస్థానాలకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉన్నతాధికారులు తనిఖీలకు వచ్చే సమాచారాన్ని ముందస్తుగానే లీక్ చేసి తమ విధేయతను చాటుకుంటున్నారు. ఇటీవలి ప్రభుత్వ ఆదేశాలను తమకు అనుకూలంగా మల్చుకుంటున్నారు.అధికార పార్టీ నాయకుల అండదండలతో వాహనాలకు మినహాయింపులు ఇస్తున్నారు. ఇసుక అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్న ప్రభుత్వ మాటలు ప్రకటనలకే పరిమితవుతున్నాయి. క్షేత్రస్థాయిలో సంబధిత అధికారులే ఈ అవినీతికి అండగా నిలుస్తున్నారు. ఉప్పరపల్లి, అర్వణపల్లి, వెంకటగిరి గ్రామాలలో ప్రవహించే వట్టివాగు నుంచి రాత్రి వేళలో వందల కొద్ది ట్రాక్టర్లలో ఇసుక ప్రతిరోజూ బయటకు తీస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు జరిపి అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇది సజావుగా సాగేందుకు అధికారులు నెలవారీ మామూళ్లు అందుకుంటున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలంలో సామాన్య ప్రజలకు అందుబాటులో లేని ఇసుక కాంట్రాక్టర్లకు ఎలాంటి అనుమతులు లేకుండ వందల కొద్ది ట్రాక్టర్ల ఇసుక లభిస్తుందంటే అధికారుల అండదండలు ఏ రేంజ్ లో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. వాహనాలకు నెంబర్లు లేని ట్రాక్టర్లతో యదేచ్ఛగా ఇసుక దందా జోరుగా సాగుతుంది. తీసిన ఇసుకను గ్రామాలలో నిల్వ చేస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. ఇలానే వీరిని వదిలేస్తే వట్టి వాగులో తట్టెడు ఇసుక కూడా లభించని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోండి

### జిల్లా పరిశ్రమల శాఖ జిఎం సిద్ధార్థ



అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇంటర్న్ షిప్ కొరకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ తెలిపారు. దరఖాస్తు చేయుటకు ఈ నెల 31వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 745 జిల్లాలు మరియు 25 సెక్టార్లలో 1.25 లక్షల కంటే ఎక్కువ ఇంటర్న్ షిప్స్ కు అవకాశం కల్పించ బడుతుందని ఆయన తెలిపారు. యువత సొంత రాష్ట్రంలో కానీ లేదా ఇతర రాష్ట్రంలోనైనా 5 ఇంటర్న్ షిప్ లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసేందుకు 1800 116 090 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని, నమోదుకు pminternship.mca.gov.in ఆన్లైన్ లో దరఖాస్తులు చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన జిల్లాకు 23 ఇంటర్న్ షిప్స్ కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు 21–24 మధ్య వయస్సు కలిగి ఉండాలని, 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి 13, డిప్లొమో చేసిన వారికి 2, ఐటీఐ చేసిన 8 మందికి అవకాశం ఉందని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5 వేల రూపాయలు ఉపకార వేతనం అందచేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.



## మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

### సంగెం ఎస్సై నరేష్

అక్షర దర్బార్ సంగెం : మానవ అక్రమ రవాణా పట్ల అవగాహనతో కూడిన అప్రమత్తత కలిగి ఉండాలని సంగెం ఎస్సె నరేష్ తెలిపారు. శాంతి మండల సమాఖ్య ఆఫీసులో వీవోఏలకు, వీవో అధ్యక్షులకు మానవ అక్రమ రవాణాపై ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మన చుట్టూ ఉండే మోసపూరిత మనుషులే అమాయక ప్రజలను టార్గెట్ చేసి బాండెడ్ లేబర్ గా, సెక్స్ వర్కర్ గా మారుస్తున్నారని తెలిపారు. ప్రజల పేదరికాన్ని ఆసరా చేసుకొని, అమాయకపు నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలను,బాలబాలికలకు ఉద్యోగ అవకాశాల పేరుతో డబ్బు ఆశ చూపి వర్కర్లుగా,బాండెడ్ లేబర్లుగా వివిధ మెట్రోపాలిటన్ నగరాలలో అమ్ముచున్నారని తెలిపారు. అభంశుభం తెలియని చిన్నారులను సైతం కిడ్నాప్ చేసి భిక్షాటన కోసం అవయవాల మార్పిడి కోసం లైంగిక వాంఛ తీర్చుకోవడం కోసం మానవ అక్రమ రవాణా కు పాల్పడుతున్నారని తెలిపారు. కావున స్వయం సహాయక సంఘాలలోని మహిళలు వారి నెలవారి మీటింగ్లలో ప్రత్యేక ఎజెండాగా మానవ అక్రమ రవాణా ను చేర్చుకొని గ్రామీణ ప్రాంతంలోని ప్రజలను అవగాహన కల్పించుటకు వివోఏలు నడుంబిగించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు కళ్యాణి కార్యదర్శి రాజమణి,ఎపిఎం దుంపేటి కిషన్, సీసీలు కుమారస్వామి, రాజయ్య కృష్ణమూర్తి,సురేష్,ఎలియా,ఆఫీస్ సిబ్బంది కృష్ణ సుజాత శివరాజ్ వివో ఏలు కృష్ణవేణి విజయ మంజుల రాణి సువర్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..!



అక్షర దర్బార్, కాటారం : మహదేవపూర్ మండలం సూరారంలోని ఎసెస్వీఎం స్కూల్లో గురువారం సెల్ఫ్ గవర్నమెంట్ డే సెలబ్రేషన్ జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు టీచర్స్ గా అవతారమెత్తి తోటి స్టూడెంట్స్ కి పాఠాలు చెప్పారు. పాఠశాల హెచ్ఎంగా వడ్లకొండ ప్రణోజ్ఞ వ్యవహరించారు. కరస్పాండెంట్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ సెల్ఫ్ గవర్నమెంట్ డే నిర్వహణ వల్ల విద్యార్థులలో కాన్ఫిడెంట్ లెవెల్స్ పెరుగుతాయని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీలత, టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తురక కాశ సంక్షేమానికి నిధులు కేటాయించాలి



అక్షర దర్బార్, ఆత్మకూరు : ముస్లిం తెగలలో అత్యంత వెనుకబడి పేదరికంలో మగ్గుతున్న తురక కాశోళ్ల అభివృద్ధికై ప్రత్యేక నిధి కేటాయించాలని తుర్కకాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. ముస్లిం తెగల లోని అత్యంత వెనుకబడిన తెగ తురక కాశోల్లు వీరు బండలు కొట్టడమే చేతి వృత్తినే నమ్ముకుని లక్షల కుటుంబాలు ఆర్థికంగా, విద్య, వైద్యం, రాజకీయ, సామాజిక న్యాయం అందకా దుర్భరమైన స్థితిలో జీవనం కొనసాగిస్తున్నామని. తమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించి రానున్న బడ్జెట్ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు అందరూ చర్చించి తమ అభివృద్ధికై రూ.1000 కోట్లు ప్రత్యేక నిధి కేటాయించి ఆర్థికపరమైన సాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ఇసుక లారీలు సమయపాలన పాటించాలి

### కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ



అక్షర దర్బార్, కాటారం: మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల నుండి నిత్యం వందల సంఖ్యలో వస్తున్న ఇసుక లారీలు సమయపాలన పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఓ ప్రకటన ద్వారా కోరారు. ఇసుక లారీలు వెళ్లేటప్పుడు సమయపాలన లేకపోవడంతో లారీల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వస్తున్నారని తద్వార ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ముఖ్యంగా ఇసుక లారీల వల్ల పాఠశాలలు, కాలేజీలు ఉద్యోగాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉదయం 7 గంటల ప్రాంతం నుండి 10 గంటల వరకు మరల సాయంత్రం వేళల్లో ఇసుక లారీలు నడవకుండా ఉండేలా ఓ సమయాన్ని కేటాయించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

## వాణి విద్యానికేతన్ లో ముందస్తు హోలీ సంబురాలు




.అక్షర దర్బార్, రేగొండ మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు ముందస్తుగా హోలీ పండుగను నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సర్వు రజినీ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, రాజు, సుమన్, శ్రీనివాస్, ఐలయ్య, ఓంకార్ రెడ్డి, మాలత, దేవేందర్, శశాంక, ఉజ్వల, అభేదా, శిరోమణి, తదితరులు పాల్గొన్నారు.



# కంగ్రాట్స్ శివ..

- మానుకోట టౌన్ ఎస్సైకి ఎస్పీ అభినందనలు
- గ్రూప్-2లో 25వ ర్యాంక్ సాధించడంపై హర్షం

అక్షరదర్బార్, మహబూబాబాద్: గ్రూప్–2 పరీక్షలో ప్రతిభ చాటి 25వ ర్యాంక్ సాధించిన ఎస్ఐ శివగౌడ్ ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ... క్రమశిక్షణ, కఠినసాధన, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని తెలిపారు. మహబూబాబాద్ టౌన్ ఎస్సై శివ తన విధులను నిర్వహిస్తూ, చదువుపై ఆసక్తి కనబరచి ఉన్నత ర్యాంక్ సాధించడం అభినందనీయం అన్నారు. ఈ విజయం ఇతర పోలీస్ అధికారులకు ప్రేరణగా నిలుస్తుందని ప్రశంసించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఐటీసెల్ సీఐ నరేందర్, ఎస్బీ సీఐ చంద్రమౌళి, డీసీఆర్బీ సీఐ సత్యనారాయణ, టౌన్ సీఐ దేవేందర్, ఆర్ఐలు నాగేశ్వర్‌రావు, అనిల్ ఉన్నారు.

# పోలీస్ స్టేషన్లను పెంచండి

- శాయంపేట, వడ్డేపల్లితోపాటు కేయూసీ పరిధిలో ఏర్పాటు చేయండి
- డీజీపీ జితేందర్ కు ఎమ్మెల్యే నాయిని వినతి



అక్షరదర్బార్, హైదరబాద్: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా కొత్తగా నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్‌ను కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ ప్రజల భద్రత దృష్ట్యా శాయంపేట, వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కాకతీయ యూనివర్సిటీ సర్కిల్ పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్లు ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే వినతపై డీజీపీ సానుకూలంగా స్పందించారు.

# సీపీకి కలెక్టర్ శుభాకాంక్షలు



అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సన్ ప్రీత్ సింగ్‌కు హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జగదీష్ రెడ్డిపై వేటు

- సెషన్ అయిపోయేంత వరకూ నో ఎంట్రీ..
- ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి. గురువారం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై దుమారం రేగింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ ను మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి బెదిరించినట్లు మాట్లాడటం సరికాదని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ సెషన్ అయిపోయే వరకూ జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. స్పీకర్ నిర్ణయానికి వ్యతిరేకంగా సభలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపాదించారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని మంత్రి సీతక్క కోరారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ.. జగదీశ్ రెడ్డి అహంకారంతో వ్యవహరించారని, ఏక వచనంతో స్పీకర్ ను ఉద్దేశించి మాట్లాడతారా అని ఉత్తమ్ మండిపడ్డారు. ఏ హక్కు ఉందని స్పీకర్ ను క్వశ్చన్ చేస్తారని మంత్రి ఉత్తమ్ నిలదీశారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉంటాయని, ఈ సభ మీ సొంతం కాదని స్పీకర్ పై జగదీశ్ రెడ్డి కామెంట్స్ చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ అసెంబ్లీలో పెనుదుమారం రేగింది. జగదీష్ రెడ్డిని స్పీకర్ సస్పెండ్ చేసేంత వరకూ పరిస్థితి వెళ్లడం గమనార్హం.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

- అధికారికంగా ఈసీ ప్రకటన
- ధృవీకరణ పత్రాలు అందజేత



అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణలో 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఈ మేరకు ఎన్నికల అధికారులు అధికారిక ప్రకటన జారీ చేశారు. ఏకగ్రీవం అయిన ఎమ్మెల్సీలకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, సత్యం, దాసోజు శ్రవణ్ నామినేషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీరితో పాటు మరో ఆరుగురు దాఖలు చేయగా.. నామినేషన్లు సరిగా లేని కారణంగా తిరస్కరించారు. దీంతో ఈ ఐదుగురు ఏకగ్రీవం అయ్యారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా కాంగ్రెస్‌కు 4 స్థానాలు రాగా.. వాటిలో ఒకటి పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయించింది. ఫలితంగా కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్.. సీపీఐ నుంచి సత్యం నామినేషన్ వేశారు. బీఆర్ఎస్‌కు ఒక స్థానం రాగా.. ఆ పార్టీ నుంచి దాసోజు శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. కాగా వీరంతా ఏకగ్రీవం అయినట్టు ఈసీ ప్రకటించింది.

# సీఎం సభను జయప్రదం చేయండి

## కాంగ్రెస్ శ్రేణులకు కడియం శ్రీహరి పిలుపు



అక్షరదర్బార్, స్టేషన్ ఘన్‌పూర్: ఈనెల 16న స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించే బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్ లో ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల నుండి సీఎం సభ జనసమీకరణ పై గ్రామాల వారిగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన ఏకైక స్వార్థం నియోజకవర్గ అభివృద్ధేనని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఎల్లప్పుడూ తాపత్రయపడతానని అన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 800 కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. నియోజకవర్గ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకువచ్చి ఈ 800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపించడంతోపాటు, నియోజకవర్గంలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి సభకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# నిఘా నీడలో హోలీ..

- రేపు పోలీసుల ముమ్మర పెట్రోలింగ్
- మద్యం సేవించి వాహనాలు నడపొద్దు..
- బైకులు, కార్లల్లో గుంపులుగా తిరిగితే చర్యలు
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



అక్షరదర్బార్, హన్మకొండ: సంప్రదాయ పద్ధతుల్లో హోలీని జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. హోలీ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పలు సూచనలు చేశారు. సహజసిద్ధమైన రంగులను వినియోగిస్తూ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హోలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒకవేళ వెళ్ళాల్సి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ప్రధానంగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు, వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హోలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించనున్నామని తెలిపారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.



# టైరు పగిలి కారు బోల్తా..

- ఇద్దరు వృద్ధులు మృతి
- ముగ్గురికి గాయాలు
- ఖానాపురం మండలంలో ఘటన
- దశదిన కర్మకు హాజరై తిరిగి వస్తుండగా ప్రమాదం
- మృతుల స్వస్థలం ఖిలావరంగల్

అక్షరదర్బార్, నర్సంపేట: టైరు పగిలి కారు అదుపు తప్పి బోల్తాపడటంతో ఇద్దరు వృద్ధులు మృతి చెందారు. ఈ ఘటన ఖానాపురం మండలంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై రఘుపతి, బాధితుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ ప్రాంతానికి చెందిన అక్కాచెల్లెలు ఏసిరెడ్డి యశోద (80), బోలుకొట్టు మాణిక్యమ్మ (78) తమ పిల్లలతో కలిసి మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో బంధువుల ఇంట్లో జరిగిన దశ దిన కర్మకు హాజరయ్యారు. కారులో తిరిగి వస్తుండగా ఖానాపురం మండలం బుధరావుపేట శివారు పెట్రోల్ బంక్ వద్దకు రాగానే టైరు పగిలి బోల్తా పడింది. ఈ ఘటనలో యశోదమ్మ, మాణిక్యమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. యశోద కుమారుడు రమేష్ కారు నడుపుతుండగా, మాణిక్యమ్మ కుమారుడు హరీష్, కూతురు అనిత కారులో ఉన్నారు. వీరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీకి మరోమారు నోటీసులు

## పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిపై కోడిపందేల కేసులో కీలక పరిణామం

అక్షరదర్బార్, హైదరాబాద్: ఫామ్ హౌస్‌లో కోడి పందేల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొయినాబాద్ పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ మేరకు మాదాపూర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి నోటీసులు అతికించారు. శుక్రవారం తమ ముందుకు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కేసు వివరాల్లోకి వెళితే... గత నెలలో తొల్కట్టలోని ఫామ్ హౌస్ లో పెద్ద ఎత్తున కోడిపందేలు, కేసినో నిర్వహించారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ పై దాడి చేసిన పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఫామ్ హౌస్ యజమాని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని కూడా ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. కాగా కోడిపందేలు, కాసినోతో తనకు సంబంధంలేదని, ఫామ్ హౌస్ ను లీజుకు ఇచ్చానని ఇదివరకే పోచంపల్లి పోలీసులకు తెలిపారు.

# ప్రారంభమైన కేశవాపురం వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని కేశపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 19వ బ్రహ్మోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి ఈ బ్రహ్మోత్సవాలకు కేశపురం తో పాటు చుట్టుపక్క గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో మెడికల్ లో పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేపు జరగబోయే కళ్యాణ వేడుకలకు ఆలయ వ్యవస్థాపకులు కంది పూలమ్మ –తిరుపతి రెడ్డి,ఆలయ చైర్మన్ కంది జితేందర్ రెడ్డి– సరళ, కంది మనోహర్ రెడ్డి– కృష్ణవేణిలు భక్తులకు పూర్తి సౌకర్యాలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు



# అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

భీమదేవరపల్లి, అక్షర దర్బార్ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తోటి సిబ్బంది నాగేశ్వరరావు,వెంకన్నతో కలిసి గురువారం పట్టుకున్నారు. ఎస్సై సాయిబాబు కథనం మేరకు కొప్పూరు గ్రామంలోని గంగిరెద్దుల కాలనీకి చెందిన బత్తుల రాజయ్య ఇంటిముందు వరండాలో అక్రమంగా నిల్వ ఉంచిన 15 క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.

# కాంగ్రెస్ వచ్చి కరువును తెచ్చింది

- **పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు రాంశెట్టి లక్ష్మారెడ్డి**



అక్షర దర్బార్, శాయంపేట : చలివాగు ప్రాజెక్టు లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చేపల వ్యాపారం చేసినట్టు కాంగ్రెస్ నాయకులు నిరూపించాలని పిఏసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రాంశెట్టి లక్ష్మారెడ్డి సవాల్ విసిరారు. గురువారం శాయంపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో తిరుపతి రెడ్డి, లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించాలనే మంచి ఉద్దేశ్యంతో మాజీ ఎమ్మెల్యే గండ్ర ధర్నా చేస్తే అర్థం లేని ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. తట్టెడు మట్టి పొయ్యలేదనే ముందు అభివృద్ధికి 10 .21 కోట్ల నిధులు తెచ్చింది కంటికి కనబడడం లేదా అని ప్రశ్నించారు.ఈఎన్సీ అధికారులు దేవాదుల జోగంపల్లి పంప్ హౌస్ కు వచ్చినప్పుడు మండల అధికార పార్టీ నాయకులు గేటుకు తాళం వేసి అధికారులను నిర్బంధించింది నిరసన తెలిపింది వాస్తవం కాదా?ప్రభుత్వం అధికారంలో ఉండి స్థానిక ఎమ్మెల్యే అధికారం లో ఉండి కూడా ధర్నాలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. హైదరాబాదులో రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి సమక్షంలో దేవాదుల రివ్యూ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే చలివాగుపై నోరు ఎందుకు మెదపలేదన్నారు ఇక్కడ రైతుల పంటలు ఎండుతుంటే ఎమ్మెల్యే మౌనం వహించడం లో ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మాజీ పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం,నాయకులు మారపెల్లి మోహన్, టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాజె రాజేందర్, నాయకులు కొమ్ముల శివ. మాజీ సర్పంచులు అరికిళ్ల ప్రసాద్, వలపదాసు చంద్రమౌళి మైలారం గ్రామ కమిటీ అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గడిపే విజయ కుమార్, రంగు మహేందర్, కరుణ్ బాబు, దేవయ్య, కుతాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.







## లోకల్-నాన్ లోకల్

# స్యాండ్ వార్..!

- **ఇసుక లారీ ఓనర్ల మధ్య తలెత్తిన వివాదం**
- **పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా సాగుతున్న వైరం**
- **ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటున్న తీరు**
- **లోకల్ వారికి వెసులుబాటు కల్పించాలని ఓ వర్గం వేడుకోలు**
- **అందరికీ సమానమే అంటున్న మరో వర్గం**
- **అధికారులు తీసుకునే చర్యలపై నెలకొన్న ఆసక్తి**

అక్షరదర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో కొనసాగుతున్న ఇసుక క్వారీల్లో లోకల్,నాన్ లోకల్ ఓనర్ల మధ్య వార్ నడుస్తుంది. ఒక వర్గం, మరో వర్గం మధ్యలో పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనేల వైరం నడుస్తోంది. ఒకరిపై ఒకరు ఆధిపత్యం చెలాయించుకునేలా వ్యవహరిస్తున్న తీరు ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్నది. వరంగల్ అడ్డా కేంద్రంగా ఒక వర్గం, క్వారీల కేంద్రంగా మరో వర్గం ఆధిపత్యం కొరకు ప్లాన్ వేసుకుంటున్నారు. ఇందులో తమకు తెలిసిన సంబంధిత అధికారుల ప్రమేయాన్ని కల్పించి ఒక వర్గం పై మరొకరు కత్తులు నూరుకుంటున్నారు. అయితే ఈ వార్ పుణ్యమాని క్వారీల్లో ఇసుక కోసం వచ్చే నిరుపేద లారీ ఓనర్లు వర్గపోరు మధ్య బలవుతున్నట్లుగా సమాచారం.కష్ట నష్టాల నడుమ ఇసుక లారీలను ఇన్స్టాల్మెంట్ పద్ధతి లో కొనుక్కొని డ్రైవర్ కం ఓనర్లు గా మారి జీవనోపాధి పొందుతున్నామని వర్గపోరు సమస్యను పరిష్కరించాలని నిరుపేద లారీ ఓనర్లు వేడుకుంటున్నారు.

### ఇసుక లారీలను పట్టిస్తున్నారు..!

మహదేవపూర్ మండలానికి చెందిన లోకల్ ఇసుక లారీలను వరంగల్ ప్రాంతంలో పలుకుబడి కల్గిన కొందరు నాన్ లోకల్ లారీ ఓనర్లు పట్టించినట్లుగా తెలుస్తోంది. మహదేవపూర్ మండలం లోని ఓ నలుగురికి చెందిన ఇసుక లారీలను కావాలని ఇరికించి పట్టించినట్టుగా సమాచారం. ఇసుక క్వారీల నుండీ బయలుదేరిన ఆ లారీలను కొందరు వ్యక్తులు మార్కెట్ అడ్డా ప్రాంతంలో మకాం వేసి మరీ బెదిరింపులకు పాల్పడుతూ తూకం వేయించినట్లుగా తెలిసింది. అయితే ఆ లారీల బరువు ఎక్కువగా ఉంటుందని చెప్పిన వినకుండా వారికీ తెలిసిన అధికారులను రప్పించుకుని ఒక్కో లారీకి రూ. 30 వేల చొప్పున ఫైన్ వేయించినట్లుగా సమాచారం.అయితే ఈ వ్యవహారాన్ని మనసులో పెట్టుకున్న లోకల్ లారీ ఓనర్లు పగతో రగిలిపోతూ ప్రతీకారం తీసుకునేందుకు పావులు కదుపుతున్నట్లుగా విశ్వసనీయమైన సమాచారం.

### లోకల్ ఓనర్లకు వెసులుబాటు కల్పించేనా..!

మహదేవపూర్ మండలంలో ఏర్పాటైన ఇసుక క్వారీల ద్వారా జీవనోపాధి పొందాలని భావించిన కొందరు వ్యక్తులు లారీలను కొనుగోలు చేసుకున్నారు. ఇసుక విక్రయ వ్యాపారంలో సీజన్ అన్ సీజన్ అనేది ఉండగా ఇసుక లారీలు కొనుగోలు చేసిన లోకల్ వ్యక్తులు వ్యాపారం సరిగ్గా లేకపోవడం తో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో డీడీ బుక్ చేసుకున్న క్వారీలకు వందలాది లారీలు వస్తుండడం తో మరో ట్రిప్పుకు వెళ్లడానికి ఎక్కువ రోజులు సమయం పడుతున్నది. ఈ క్రమంలో వారికి లారీ కిస్తీలు కూడా వెళ్లలేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లుగా సమాచారం. అయితే మా ప్రాంతం నుండే ఇసుక తరలి వెళ్తున్నందున స్థానికులైన తమకు సీరియల్ విషయంలో వెసులుబాటు కల్పించాలనే డిమాండ్ తో కార్యసాధనకు ప్రణాళిక రూపొందించుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతుంది.

### దిద్దుబాటు చర్యలు తీసుకునేనా...

లోకల్, నాన్ లోకల్ ఇసుక లారీ ఓనర్ల మధ్య జరుగుతున్న వార్ కు పులిస్టాప్ పడేలా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే ఆసక్తి నెలకొంది. లోకల్ లారీ ఓనర్లకు వెసులుబాటు కల్పిస్తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని పలువురు భావిస్తుండగా ఆ పరంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇరువర్గాలను మధ్యలో సయోధ్య కుదిరేలా కౌన్సిలింగ్ లాంటి చర్యలు తీసుకోవాలని లారీ ఓనర్లు కోరుతున్నారు.లేకుంటే రాబోయే రోజుల్లో సమస్య పెద్దగయ్యే అవకాశం లేకపోలేదు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915